ఇద్దరు బ్రెయిన్ డెడ్ వ్యక్తుల అవయవాల సేకరణ


యాదగిరి, సులోచన

సనత్‌నగర్, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి): బ్రెయిన్‌డెడ్‌కు గురైన ఇద్దరి నుంచి జీవన్ దాన్ సభ్యులు అవయవాలను సేకరించారు. రంగారెడ్డి జిల్లా యాచారం ప్రాంతానికి చెందిన యర్రా యాదగిరి(43) ఈనెల 19న బైక్‌పై వెళ్తుండగా కుక్క అడ్డురావడంతో రోడ్డుపై పడిపోయాడు. దీంతో తలకు తీవ్రగాయం కావడంతో యాదగిరి కుటుంబ సభ్యులు ఎల్‌బీనగర్ కామినేని ఆస్పత్రిలో చికిత్స అందించారు. రోగి చికిత్సకు స్పందించకపోవడంతో వైద్యులు బ్రెయిన్‌డెడ్‌గా నిర్ధారించారు. వారి కుటుంబ సభ్యుల అనుమతితో యాదగిరి నుంచి గుండె, 2 కిడ్నీలు, లివర్, 2 కార్నియాలు సేకరించారు.

మరో ఘటనలో...

కృష్ణాజిల్లా జగ్గయ్యపేటకు చెందిన సుంకర సులోచన(53) ఈనెల 21న తన కుమారుడి బైక్‌పై వెళ్తూ పడిపోయింది. కుటుంబ సభ్యులు ముందుగా ఖమ్మంలోని ఓ ఆస్పత్రికి తీసుకెళ్లారు. మెరుగైన చికిత్స కోసం సోమాజిగూడ యశోద ఆస్పత్రిలో చేర్పించారు. రోగి వైద్యానికి స్పందించకపోవడంతో వైద్యులు బ్రెయిన్‌డెడ్‌గా నిర్ధారించారు. జీవన్‌దాన్ సభ్యులు ఆమె కుటుంబ సభ్యులను ఒప్పించి 2 కిడ్నీలు, లివర్, ఒక ఊపిరితిత్తి, 2 కార్నియాలు సేకరించారు.

బేగంపేట లింక్ రోడ్డులో కారు దగ్ధం


దగ్ధమవుతున్న కారు

బేగంపేట, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): బేగంపేట లింక్ రోడ్డులో కారు దగ్ధమైంది. అందులో ప్రయాణిస్తున్న దంపతులు తలుపులు తెరుసుకొని బయటకు రావడంతో ప్రాణహాని తప్పింది. ఈ సంఘటన గురువారం రాత్రి బేగంపేటలోని లింక్ రోడ్డులో జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ముషీరాబాద్‌కు చెందిన రాజేందర్ సాయంత్రం భార్యతో కలిసి బేగంపేటకు వచ్చారు. అనంతరం తిరుగు ప్రయాణంలో లింకురోడ్డు నుంచి వెళ్తుండగా కారు ఇంజన్‌లో ఒక్కసారిగా పొగలు వచ్చి మంటలు వ్యాపించాయి. భయపడిన వారు కారు నుంచి కిందికి దిగారు. వెంటనే కారు పూర్తిగా దగ్ధమైంది. స్థానికులు పోలీసులకు అగ్నిమాపక సమాచారం అందించారు. ఫైర్ సిబ్బంది అక్కడికి చేరుకొని మంటలను ఆర్పారు. అప్పటికే కారు పూర్తిగా దగ్ధమైంది. బాధితుల వివరాల మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

జేఎన్‌టీయూ క్యాంపస్‌లో కారు బీభత్సం

● ఇద్దరు విద్యార్థినులకు తీవ్రగాయాలు

జేఎన్‌టీయూ, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి క్యాంపస్‌లో గురువారం ఓ కారు బీభత్సం సృష్టించింది. క్యాంపస్‌కు చెందిన ఓ విద్యార్థి అద్దెకు కారు తీసుకున్నాడు. సిటీ బయట పార్టీ చేసుకునేందుకు క్యాంపస్‌లో ఉండే స్నేహితులు (అమ్మాయిలు, అబ్బాయిలు)లను కారు ఎక్కించుకునేందుకు వచ్చాడు. అతను క్యాంటిన్ వద్దకు రాగానే కారు అదుపు తప్పి విద్యార్థులపై దూసుకెళ్లింది. ఒక అమ్మాయికి కాలు విరిగింది. మరో అయిదు మీటర్ల దూరంలో మరో అమ్మాయిని ఢీ కొట్టడంతో సదరు విద్యార్థినికి మోచేతులకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం స్థానికంగా ఉన్న ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అందరూ క్యాంపస్ స్టూడెంట్స్ కావడంతో ఇరువురి తల్లిదండ్రులను పిలిపించి అధికారులు పోలీసు కేసు నమోదు కాకుండా చూసినట్లు తెలిసింది. ఇదే కారులో బ్యాగులు ఉండటం, అందులో ఉన్న సామగ్రి గురించి అధికారులు, పోలీసులు బయటపడకుండా జాగ్రత్తలు తీసుకోవడంపై పలు అనుమానాలకు తావిస్తోంది. ఈ యాక్సిడెంట్‌పై ప్రొఫెసర్లతో త్రిసభ్య కమిటీ వేసే యోచనలో ఉన్నట్లు తెలిసింది.

రూ. కోటి విలువ చేసే వజ్రాల ఆభరణాలు మాయం

బంజారాహిల్స్, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి): రూ. కోటి విలువ చేసే వజ్రాల ఆభరణాలు మాయమయ్యాయి. జూబ్లీహిల్స్‌లోని నవనిర్మాణ్ నగర్‌లో నివాసముండే బాబ్జీ భగవంతులు విశ్రాంత ఉద్యోగి. ఈనెల రెండు నెలల క్రితం కుటుంబ సభ్యులతో కలిసి బెంగళూరుకు వెళ్లాడు. ఈనెల 20న విమానంలో తిరిగొచ్చాడు. వచ్చే సమయంలో రూ. కోటి విలువ చేసే వజ్రాల నక్లెస్, ఇతర ఆభరణాలను ఓ పెట్టెలో పెట్టి సూట్‌కేసులో భద్రపరిచాడు. క్యాబ్ ద్వారా ఇంటికి చేరుకొని పనిలో పడ్డాడు. ఈనెల 24న సూట్‌కేసు తెరిచి చూడగా ఆభరణాల పెట్టె కనిపించలేదు. దీంతో బాధితుడు ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.



టీచర్స్ వర్క్‌షాప్‌లో మాట్లాడుతున్న సుద్దాల అశోక్‌తేజ

భావితరానికి ఉపాధ్యాయులే రూపకర్తలు

రాంనగర్, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): భావితరానికి ఉపాధ్యాయులే రూపకర్తలని, దేశభవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందని ప్రముఖ సినీ గేయ రచయిత సుద్దాల అశోక్‌తేజ అన్నారు. తెలంగాణ ప్రజా సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో బాలోత్సవం పేరుతో గురువారం సుందరయ్య విజ్ఞానకేంద్రంలో విద్యాబోధనలో నిరంతరం ఆధునికతను అందుకుందామనే అంశంపై టీచర్స్ వర్క్‌షాప్ జరిగింది. ముఖ్యఅతిథులుగా సుద్దాల అశోక్‌తేజ, ఇంపాక్ట్ వ్యవస్థాపకులు గంపా నాగేశ్వరరావు, ప్లే క్లాస్ స్కూల్ చైర్మన్ వాసిరెడ్డి అమర్‌నాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు నిరంతరం అధ్యయనం చేయాలని కోరారు. కార్యక్రమంలో బాలోత్సవం అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు, కార్యదర్శి సోమయ్య, కోశాధికారి బుచ్చిరెడ్డి, ఉపాధ్యక్షులు కె. సుజావతి, రూప, రుక్మిణి, రాము తదితరులు పాల్గొన్నారు.


టోర్నమెంట్ ట్రోఫీని ఆవిష్కరిస్తున్న డాక్టర్ సురేష్

కురుక్షేత్ర-2024 క్రీడా పోటీలు ప్రారంభం

బంజారాహిల్స్, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి): విద్యార్థుల్లో మానసిక ఉల్లాసాన్ని పెంచేందుకు క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని జేఎన్‌ఏఎఫ్ఏయూ రిజిస్ట్రార్ డాక్టర్ డి.సురేష్ అన్నారు. బంజారాహిల్స్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్ స్టడీస్ ఆధ్వర్యంలో కురుక్షేత్ర-2024 క్రీడా పోటీలు గురువారం ప్రారంభమయ్యాయి. ఈ క్రీడలను జేఎన్‌ఏఎఫ్ఏయూ రిజిస్ట్రార్ డాక్టర్ డి. సురేష్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ సురేష్ మాట్లాడుతూ... ప్రతియేటా తమ కాలేజీ నుంచి కురుక్షేత్ర పేరుతో ఆర్కిటెక్ విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న 10 ఆర్కిటెక్ కాలేజీల నుంచి విద్యార్థులు 12రకాల క్రీడల్లో మూడు రోజుల పాటు పాల్గొంటారని తెలిపారు. విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఈ క్రీడా పోటీలు ఎంతో తోడ్పడతాయన్నారు. క్రీడలతో పాటు ఫ్యాషన్ డిజైనింగ్, జర్నలిజం, డిజైనింగ్, ఫొటోగ్రఫీ రంగాల్లో కూడా పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తామని తెలిపారు. పదేళ్లుగా ఈ కురుక్షేత్ర ఆటల పోటీలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జేఎన్ఏఎఫ్ఏయూ ప్రిన్సిపాల్ శాలిని, కో ఆర్డినేటర్ ఏకే సౌజన్య తదితరులు పాల్గొన్నారు.


దానంను కలిసిన మహేష్‌యాదవ్ తదితరులు


దానం నాగేందర్‌కు మద్దతుగా కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య తదితరులు

బీఆర్ఎస్, బీజేపీని ప్రజలు నమ్మేస్థితిలో లేరు

● సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్

బర్కత్‌పుర, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఎన్ని జిమ్మిక్కులు చేసినా ప్రజలు నమ్మేస్థితిలో లేరని, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ అన్నారు. గురువారం ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. మహేష్‌యాదవ్‌తో పాటు పలువురు నేతలు దానంను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంబర్‌పేట నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ వైపు మొగ్గుచూపుతున్నారని అన్నారు. కాంగ్రెస్ గ్యారెంటీలకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ ఓబీసీ సెల్ వైస్ చైర్మన్ కట్టెల సుభాష్, నాయకులు ఎం.శ్యామ్‌రాజ్, సందీప్‌కుమార్, రవికుమార్, బబ్లూ, సుభాష్, ఫ్రాన్సిస్, సెల్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

దానంను గెలిపిస్తాం : చెన్నయ్య

పంజాగుట్ట, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్‌కు మాల మహానాడు, మాల ప్రజా సంఘాల జేఏసీ మద్దతు ప్రకటించాయి. ఆయనను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య అన్నారు. గురువారం బంజారాహిల్స్‌లో మాల మహానాడు జాతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జేఏసీ వర్కింగ్ చైర్మన్‌లు బూర్గుల వెంకటేశ్వర్లు, మన్నే శ్రీధర్‌రావు, గోపోజు రమేష్‌తో కలిసి దానం నాగేందర్‌కు మద్దతు తెలుపుతూ.. రూపొందించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. దేశాన్ని రక్షించుకోవాలంటే, ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు కాపాడుకోవాలంటే కాంగ్రెస్ పార్టీని బలపర్చాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చి మనుధర్మాన్ని ప్రవేశపెట్టాలని చూస్తోందని ఆరోపించారు. రిజర్వేషన్లను తొలగించాలని బీజేపీ కుట్ర చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. దళిత, బహుజన, మైనారిటీలందరూ కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి, దానం నాగేందర్‌ను గెలిపించుకుందామని ఆయన పిలుపునిచ్చారు. ఆయా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ మద్దతు

● రాష్ట్ర అధ్యక్షుడు ఉషాకిరణ్



అభివాదం చేస్తున్న ఉషాకిరణ్, నాయకులు

పంజాగుట్ట, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకే తమ పూర్తి మద్దతు ఉంటుందని, కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకోసం కృషి చేస్తామని నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వి.ఉషాకిరణ్ ప్రకటించారు. తెలంగాణలో ఆదివాసీ, గిరిజనుల హక్కుల రక్షణ కోసం కృషి చేస్తున్న, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మూడు కార్పొరేషన్లు ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ఫెడరేషన్ నాయకులతో కలిసి మాట్లాడారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేస్తామన్నారు. సమావేశంలో ఫెడరేషన్ కార్యనిర్వాహక అధ్యక్షుడు మేడ విజయ్, విద్యార్థి విభాగం అధ్యక్షురాలు దేవర విజయ, చెంచు కమ్యూనిటీ కన్వీనర్ బి.రామస్వామి, దేవరాయ సురేష్, శైలేందర్, డాక్టర్ స్టీఫెన్, తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో ఖైరతాబాద్ ఎన్నికల అధికారి ప్రశాంతి

నేటి నుంచి ఓటరు స్లిప్‌ల పంపిణీ

ఖైరతాబాద్, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి): పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతిఒక్కరూ ఓటు వేసేలా రాజకీయ పార్టీలు చూడాలని, తాము సైతం వివిధ రకాలుగా అవగాహన కల్పిస్తున్నామని ఖైరతాబాద్ నియోజకవర్గ ఎన్నికల అధికారి, సర్కిల్ 18 ఉప కమిషనర్ ప్రశాంతి అన్నారు. గురువారం ఖైరతాబాద్ మున్సిపల్ కార్యాలయంలో ఎన్నికల పనులపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఇంతలో శుక్రవారం నుంచి ఓటరు స్లిప్పులను ఇంటింటికీ పంచే ప్రక్రియ ప్రారంభం అవుతున్నదని, బీఎల్‌ఏలకు స్థానిక నాయకులు సహకరించాలని సూచించారు. తేదీల వారీగా స్లిప్‌లను పంపిణీ చేసే ప్రాంతాల వివరాలను వారికి అందజేశారు. మే 3, 4తేదీల్లో వృద్ధులు, వికలాంగులు ఇంటి నుంచే ఓటు హక్కు వినియోగించే విషయమై పార్టీల నాయకులకు అవగాహన కల్పించారు. దీంతో పాటు రాజకీయ పార్టీల ప్రతినిధులకు అప్రూవల్ అయిన పోలింగ్ కేంద్రాల జాబితాలను అందించి మారిన బూత్‌ల వివరాలను తెలియజేశారు. ఓటింగ్ శాతాన్ని పెంచేలా, అందరూ ఓటు వేసేలా చూడాలని కోరారు. ఇందులో సహాయ ఎన్నికల అధికారులు సంగీతారెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.


సమావేశంలో సికింద్రాబాద్ ఆర్డీఓ దశరథ్‌సింగ్ రాథోడ్, డీఎంసీ సేవా ఇస్లావత్

ప్రతి ఓటర్‌కు స్లిప్‌లు అందించాలి

యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి): పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఓటరుకు ఓటరు స్లిప్‌లు సక్రమంగా అందించాల్సిన బాధ్యత ప్రతి ఉద్యోగిపై ఉందని సికింద్రాబాద్ ఆర్‌డీఓ ధశరథ్ సింగ్ రాథోడ్, యూసుఫ్‌గూడ సర్కిల్-19 డీఎంసీ సేవా ఇస్లావత్ అన్నారు. గురువారం పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జీహెచ్ఎంసీ యూసుఫ్‌గూడ సర్కిల్-19 పరిధిలోని బీఎల్‌ఓ, సూపర్‌వైజర్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ నియోజకవర్గం కేంద్రాల్లో ప్రతి ఓటరుకు ఓటరు స్లిప్‌లు అందించాలని, దానికి అనుగుణంగా బీఎల్‌ఓ, సూపర్‌వైజర్‌లతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.

మాయమాటలతో బీజేపీ మోసం



నయవంచన పేరుతో నిరసన వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

బంజారాహిల్స్, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రజలకు మాయమాటలు చెప్పి వంచించిందని, తెలంగాణ ప్రజలను కూడా మోసం చేసిందని జూబ్లీహిల్స్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మనోజ్‌యాదవ్, ఎన్ఎస్‌యూఐ హైదరాబాద్ వైస్ ప్రెసిడెంట్ కుందన్ యాదవ్ ఆరోపించారు. గురువారం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో బీజేపీ తెలంగాణకు చేసిన ద్రోహాన్ని వివరిస్తూ నయవంచన (పదేళ్ల మోసం- పదేళ్ల విధ్వంసం) పేరుతో ఫ్లెక్సీలను ఏర్పాటుచేసి బీజేపీ చేసిన ద్రోహాన్ని స్థానికులకు వివరించారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నేతలు ఫిరోజ్, లక్ష్మణ్, రిత్విక్, సుషాంత్, నాగ ఆదిత్య, సీనియర్ కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

సంఘ సేవకుడికి ఉత్తమ సేవా అవార్డు


ఉత్తమ సేవా అవార్డు అందుకుంటున్న సంఘ సేవకుడు కల్లెం శ్రీనివాస్ రెడ్డి

ఎర్రగడ్డ, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి): ఎర్రగడ్డకు చెందిన సంఘ సేవకుడు కల్లెం శ్రీనివాస్ రెడ్డికి స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఉత్తమ సేవా అవార్డు అందజేసింది. బుధవారం కింగ్‌కోఠిలోని తెలంగాణ సరస్వతి పరిషత్‌లో జరిగిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఆయనకు ఈపురస్కారం దక్కింది. ఈ సందర్భంగా ఆయన గురువారం ఎర్రగడ్డలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు గాను స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఆధ్వర్యంలో సొసైటీ ఫౌండర్ చైర్మన్ ఆకుల రమేష్ తనకు ఈఅవార్డును అందజేశారని తెలిపారు. ఉచిత వైద్య శిబిరాలు, పేదలకు బట్టలు, దుప్పట్ల పంపిణీ, సోషల్ రెస్పాన్సిబిలిటీ టీం ద్వారా నల్లమల అడవి ప్రాంతంలోని గిరిజన ప్రజలకు గృహోపకరణాలు, నిత్యావసరాల పంపిణీ తదితర సేవా కార్యక్రమాలు చేపడుతున్నందుకు తనకు ఈ పురస్కారం లభించిందని తెలిపారు. ఈ అవార్డు తనపై మరింత బాధ్యతను పెంచిందని, మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు గూడూరి శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రహ్మత్‌నగర్ డివిజన్ బస్తీల్లో నీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని కార్పొరేటర్ సీఎన్ రెడ్డి అన్నారు. ఆయన గురువారం రహ్మత్‌నగర్ డివిజన్ బస్తీల్లో పర్యటిస్తూ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వేసవిలో నీటి సమస్య రాకుండా చూడాలని సూచించారు.

- యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి)


నాటక పోటీలను ప్రారంభిస్తున్న అతిథులు

నాటకరంగాన్ని ప్రోత్సహించడం అభినందనీయం

● ప్రారంభమైన పరుచూరి రఘుబాబు స్మారక నాటక పోటీలు

రవీంద్రభారతి, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి): మూడు దశాబ్దాలుగా నాటక పోటీలు నిర్వహిస్తూ నటీనటులను ప్రోత్సహించడంతోపాటు రంగస్థల వృద్ధికి పరుచూరి బ్రదర్స్ కృషి చేయడం అభినందనీయమని వక్తలు కొనియాడారు. గురువారం రవీంద్రభారతిలో పరుచూరి రఘుబాబు స్మారక 34వ జాతీయ స్థాయి నాటిక పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి అతిథులుగా ఆచార్య డి.ఎస్.ఎన్.మూర్తి, పరుచూరి గోపాలకృష్ణ, పరుచూరి వెంకటేశ్వర రావు, గుమ్మడి గోపాలకృష్ణ, దైవజ్ఞశర్మ, నటి శివపార్వతి తదితరులు హాజరయ్యారు. నాటక పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా డి.ఎస్.ఎన్.మూర్తి మాట్లాడుతూ 34సంవత్సరాలుగా పరుచూరి రఘుబాబు పరిషత్తులో దాదాపు 600 నాటకాలను ప్రదర్శించారని గుర్తు చేశారు. పరుచూరి రఘుబాబు పేరిట నాటక పోటీలను నిర్వహించి నాటక రంగాన్ని ప్రోత్సహించడం అభినందనీయమని అన్నారు. యువ నటీనటులు, దర్శకులు ఇలాంటి వేదికలను ఒక అవకాశంగా మార్చుకుని ముందుకు సాగాలని సూచించారు. వేలాది మంది నటీనటులకు వేదిక కల్పించిన ఘనత పరుచూరి సోదరులదని అన్నారు. రంగస్థల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. పరుచూరి గోపాలకృష్ణ మాట్లాడుతూ తాను సిటీ కాలేజీలో చదువుతున్నప్పుడు దేశంలోనే పేరొందిన రవీంద్ర భారతిలో నటించాలని ఉండేదని గుర్తు చేసుకున్నారు. సభానంతరం మొదటి రోజు నాటకాలను ప్రదర్శించారు. రాత నాటికను ప్రదర్శించారు. పోలుదాసు శ్రీనివాసరావు రచన దర్శకత్వం వహించారు. దీంతోపాటు జేబు చెప్పిన ఊసులు నాటక, రైతేరాజు, బూడిద నాటకాలను ప్రదర్శించారు. అన్ని నాటకాలు ఒకటితో ఒకటి పోటీ పడుతూ సాగాయి. చక్కటి నటనతో కళాకారులు ఆకట్టుకున్నారు.



● ప్రపంచ సినిమాలన్నింటినీ ఒకే వేదికపై తీసుకొచ్చేందుకు ఇంటర్నేషనల్ క్యాంపెయిన్‌ను ఖైరతాబాద్ ప్రసాద్ ఐమాక్స్ థియేటర్‌లో గురువారం రాత్రి ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో జైపూర్ ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు హనురోజ్, తెలుగు చలనచిత్ర నిర్మాతల మండలి అధ్యక్షుడు దామోదర్‌ప్రసాద్, ప్రధాన కార్యదర్శి ప్రసన్న కుమార్‌తో పాటు పలువురు నిర్మాతలు పాల్గొన్నారు.

- ఖైరతాబాద్, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి)

కిషన్‌రెడ్డి గెలుపు ఖాయం


మాట్లాడుతున్న కాట్రగడ్డ ప్రసూన

అమీర్‌పేట, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి కిషన్ రెడ్డి గెలుపు ఖాయమని సనత్‌నగర్ మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఉపాధ్యక్షురాలు కాట్రగడ్డ ప్రసూన అన్నారు. గురువారం తన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. కిషన్‌రెడ్డి గెలుపు కోసం కార్యకర్తలను సమన్వయ పరిచి క్షేత్ర స్థాయిలో ప్రచారం నిర్వహించి కార్నర్ మీటింగ్‌లతో పార్టీని బలోపేతం చేస్తామన్నారు. పార్టీ పరంగా కాకుండా కిషన్ రెడ్డి తనకు ఎంతో ఆప్త మిత్రుడని, ఆయన విజయం కోసం శ్రమిస్తామన్నారు.

ఇంకుడుగుంతల నిర్మాణంపై ముగిసిన శిక్షణ

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): ఇంకుడు గుంతల నిర్మాణంపై ప్లంబర్లు, మేస్త్రీలకు ఇచ్చిన మూడు రోజుల శిక్షణ కార్యక్రమం ముగిసింది. ఖైరతాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో గురువారం జరిగిన ఈ ముగింపు కార్యక్రమానికి వాతావరణ శాఖ ముఖ్య కార్యదర్శి వాణి ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై, శిక్షణ పొందిన 150మంది ప్లంబర్స్, మేస్త్రీలకు ధ్రువపత్రాలు అందజేశారు. ఎండీ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో భూగర్భ జలాలు ఎండిపోయిన నేపథ్యంతో వాటిని రీచార్జ్ చేయడానికి వాటర్‌బోర్డు పలు చర్యలు చేపట్టిందన్నారు. అందులో భాగంగా ట్యాంకర్లు ఎక్కువగా బుక్ చేసుకున్న 30 వేల మంది ప్రాంగణాల్లో ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టేలా అవగాహన కల్పించామన్నారు. ఇందుకోసం 18 ఎన్జీఓ సంస్థలకు చెందిన ప్రతినిధులు పని చేస్తున్నారన్నారు. ఇప్పటికే వారు 700మందిని కలిసి ఇంకుడు గుంతల ప్రాముఖ్యం, నిర్మాణ పద్ధతిని వివరించినట్టు చెప్పారు. ప్రస్తుతం శిక్షణ పొందిన వారు హైదరాబాద్‌లో ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలనుకునే వారికి సాంకేతిక సాయాన్ని అందిస్తారని వెల్లడించారు. కార్యక్రమంలో రెవెన్యూ డైరెక్టర్ వీఎల్. ప్రవీణ్ కుమార్, ఇంకుడు గుంతల ప్రత్యేకాధికారి జాల సత్యానారయణ, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

న్యాయమూర్తుల బదిలీ

రంగారెడ్డి జిల్లా కోర్టులు, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి): రంగారెడ్డి జిల్లా కోర్టులకు చెందిన పలువురు న్యాయమూర్తులు ఇతర కోర్టులకు బదిలీ అయ్యారు. జిల్లా కోర్టు నుంచి జడ్జి నర్సిరెడ్డితో పాటు మరో నలుగురు న్యాయమూర్తులు బదిలీ అయిన వారిలో ఉన్నారు. వారికి రంగారెడ్డి జిల్లా కోర్టుల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు.

త్వరలో ఈత కొలను ప్రారంభం


సనత్‌నగర్ ఈత కొలను

సనత్‌నగర్, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి): సనత్‌నగర్‌లోని ఈత కొలనును ఈ నెల ఆఖరున ప్రారంభించేందుకు జీహెచ్ఎంసీ అధికారులు సిద్ధమవుతున్నారు. జీహెచ్ఎంసీ మినీ స్టేడియం ఆవరణలో ఈత కొలనును నీటితో నింపుతున్నారు. గత సంవత్సరం మార్చిలో దీనిని ప్రారంభించగా, నీటి ఎద్దడి కారణంగా ప్రారంభించడంలో కొంతమేర ఆలస్యం అవుతుందని తెలుస్తోంది. ఈత కొలనులో దాదాపు రూ. 5.50లక్షల నీటి సామర్థ్యం ఉంది. దాదాపు 160ట్యాంకర్ల నీటికి సమానం. నెల రోజులుగా కొలనును కొద్దికొద్దిగా నింపుతున్నారు. పూర్తి నీటిమట్టం వచ్చిన తర్వాత 50వేల లీటర్ల బ్యాలెన్సింగ్ ట్యాంకు నింపి ప్రారంభిస్తామని అధికారులు తెలిపారు.

రోజుకు ఎనిమిది బ్యాచ్‌లు

సనత్‌నగర్ ఈత కొలనులో గతంలో రోజుకు 8బ్యాచ్‌లు నిర్వహిస్తారు. ఉదయం, మధ్యాహ్నం, బ్యాచ్‌కు 50 మంది చొప్పున అనుమతిస్తారు. ఏడుగురు కోచ్‌లు, ఐదుగురు సిబ్బంది అందుబాటులో ఉంటారు. ఈత కోసం నెలకు రూ. 500 ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. దరఖాస్తు దారులు వైద్యుడి ధ్రువీకరణతో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని అధికారులు తెలిపారు.

నగరంలో మినీ కశ్మీర్ అందాలు

● ప్రారంభానికి సిద్ధమైన సమ్మర్ ఉత్సవ్ మేళా


సమ్మర్ ఉత్సవ్ మేళాలో కాశ్మీర్ నమూనాతో సిద్ధమవుతున్న ప్రవేశ ద్వారం

ఖైరతాబాద్, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): ఎండలు మండుతున్న ఈ వేసవిలో నగరవాసులను ప్రత్యేకంగా ఆకట్టుకునేలా సమ్మర్ ఉత్సవ్ మేళా సిద్ధమైంది. ప్రతిఏడాది ఒక వైవిధ్యతతో ఉండే ఈ ప్రదర్శన ఐమాక్స్ మల్టీప్లెక్స్ పక్కన ఉన్న అంబేడ్కర్ విగ్రహం సమీపంలో ఈసారి కశ్మీర్ అందాలను, అక్కడి చల్లటి వాతావరణాన్ని అనుభూతి పొందేలా ఏర్పాట్లు చేశామని నిర్వాహకుడు మిర్జా రఫిక్ బేగ్ తెలిపారు. పుస్తకాలతో కుస్తీలు పట్టి పరీక్షలు రాసిన విద్యార్థులతో పాటు కుటుంబ సమేతంగా అచ్చం కశ్మీర్‌లో ఉన్నామనే రీతిలో అనుభూతి కలిగేలా ఏర్పాట్లు చేశామని మిర్జా రఫిక్ బేగ్ తెలిపారు. శ్రీనగర్, లహర్, తదితర ప్రాంతాల్లో ఉండే నమూనాలను పొందుపరచడంతో పాటు 1 నుంచి 5 డిగ్రీల చలిని ఆస్వాదిస్తూ అందాలను చూసేలా ఏర్పాట్లు చేశారు. దీంతో పాటు పిల్లలకు 20 కొత్త రకాల ఎమ్యూజ్‌మెంట్లు, దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన కళాకారులు తయారు చేసిన ఉత్పత్తులతో కూడిన స్టాళ్లు ఆకట్టుకోనున్నాయని నిర్వాహకులు తెలిపారు. 90 శాతానికి పైగా పనులు పూర్తయ్యాయని, మరో మూడు రోజుల్లో ప్రదర్శనను ప్రారంభిస్తామని రఫీక్ బేగ్ తెలిపారు.



దానం నాగేందర్‌ను కలిసిన మహేష్‌యాదవ్ తదితరులు



దానం నాగేందర్‌కు మద్దతుగా కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య

బీఆర్‌ఎస్, బీజేపీని ప్రజలు నమ్మేస్థితిలో లేరు

సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్

బర్కత్‌పుర, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీలు ఎన్ని జిమ్మిక్కులు చేసినా ప్రజలు నమ్మేస్థితిలో లేరని, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ అన్నారు. గురువారం ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. మహేష్ యాదవ్‌తో పాటు పలువురు నేతలు దానం కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంబర్‌పేట నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ వైపు మొగ్గుచూపుతున్నారని అన్నారు. కాంగ్రెస్ గ్యారెంటీలకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ ఓబీసీ సెల్ వైస్ చైర్మన్ కట్టెల సుభాష్, నాయకులు ఎం. శ్యామ్‌రాజ్, సందీప్ కుమార్, రవికుమార్, బబ్లూ, సుభాష్, ఫ్రాన్సిస్, సెల్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

దానంను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తాం

పంజాగుట్ట, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్‌కు మాల మహానాడు, మాల ప్రజా సంఘాల జేఏసీ మద్దతు ప్రకటించాయి. ఆయనను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య అన్నారు. గురువారం బంజారాహిల్స్‌లో మాల మహానాడు జాతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జేఏసీ వర్కింగ్ చైర్మన్‌లు బూర్గుల వెంకటేశ్వర్లు, మన్నే శ్రీధర్ రావు, గోపోజు రమేష్‌తో కలిసి దానం నాగేందర్‌కు మద్దతు తెలుపుతూ.. రూపొందించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. దేశాన్ని రక్షించుకోవాలంటే, ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు కాపాడుకోవాలంటే కాంగ్రెస్ పార్టీని బలపర్చాలని అన్నారు. కేంద్రంలో బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చి మనుధర్మాన్ని ప్రవేశపెట్టాలని చూస్తోందని ఆరోపించారు. రిజర్వేషన్లను తొలగించాలని బీజేపీ కుట్ర చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. దళిత, బహుజన, మైనారిటీలందరూ కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి, దానం నాగేందర్‌ను గెలిపించుకుందామని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో ఆయా సంఘాల నాయకులు బంగి ఆనంద్, జి.కళ్యాణ్, జి.రమేష్, పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ మద్దతు

పంజాగుట్ట, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకే తమ పూర్తి మద్దతు ఉంటుందని, కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకోసం కృషి చేస్తామని నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వి.ఉషాకిరణ్ ప్రకటించారు. తెలంగాణలో ఆదివాసీ, గిరిజనుల హక్కుల రక్షణ కోసం కృషి చేస్తున్న, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మూడు కార్పొరేషన్లు ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ఫెడరేషన్ నాయకులతో కలిసి మాట్లాడారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేస్తామన్నారు. సమావేశంలో ఫెడరేషన్ కార్యనిర్వాహక అధ్యక్షుడు మేడ విజయ్, విద్యార్థి విభాగం అధ్యక్షురాలు దేవర విజయ, చెంచు కమ్యూనిటీ కన్వీనర్ బి.రామస్వామి, దేవరాయ సురేష్, శైలేందర్, డాక్టర్ స్టీఫెన్, తదితరులు పాల్గొన్నారు.



అభివాదం చేస్తున్న నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఉషాకిరణ్, నాయకులు

దేశ భద్రతకు మోదీ ప్రభుత్వం పటిష్ఠ చర్యలు



మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కోర్టు న్యాయవాదులను కలిసిన ఈటల రాజేందర్



ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ శ్రవణ్

కుషాయిగూడ, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): బీజేపీని భారీ మెజార్టీతో గెలిపించాలని మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. గురువారం ఈటల కుషాయిగూడలో విస్తృతంగా పర్యటించారు. జమ్మిగడ్డ నుంచి ప్రారంభమైన ఆయన ప్రచార యాత్ర వి.ఎస్.రెడ్డి నగర్, కుషాయిగూడ మీదుగా కొనసాగింది. అనంతరం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కోర్టులో న్యాయవాదులను కలిసి మద్దతు కోరారు. బీజేపీ పార్టీ నాయకులు మర్రి మోహన్ రెడ్డితో పాటు వివిధ కాలనీల సంక్షేమ సంఘం నాయకులు ఆయన వెంట ప్రచారంలో పాల్గొన్నారు.

ఈటల గెలుపు... మల్కాజిగిరి మలుపు

మల్కాజిగిరి, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): మల్కాజిగిరి లోక్‌సభ అభ్యర్థి ఈటల రాజేందర్ గెలుపుతో మల్కాజిగిరి మరింత అభివృద్ధికి నోచుకుంటుందని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ ఉరపల్లి శ్రవణ్ అన్నారు. గురువారం ఆయన శ్రీకృష్ణానగర్, విష్ణుపురి తదితర ప్రాంతాల్లో ఈటలకు మద్దతుగా కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సోమ శ్రీనివాస్, శరత్‌యాదవ్, మురళి, పవన్, రవి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తపేట, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): దేశ భద్రతకు మోదీ ప్రభుత్వం పటిష్ఠ చర్యలు తీసుకుంటుందని, మల్కాజిగిరి పరిధిలో అన్ని విధాల అభివృద్ధి కోసం బీజేపీని గెలిపించాలని మల్కాజిగిరి లోక్‌సభ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. నాగోల్ చౌరస్తా నుంచి మోహన్‌నగర్ వరకు గురువారం రాత్రి రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ పటిష్ఠతకు, అంతర్గత భద్రతకు పీఎం మోదీ వ్యూహాత్మక నిర్ణయాలు కీలకమన్నారు. అంతటా ప్రశాంత వాతావరణం నెలకొనేలా భద్రత చర్యలు తీసుకుంటున్నారనీ గతంలో నగరంలో చోటు చేసుకున్న దిల్‌సుఖ్‌నగర్, గోకుల్ చాట్ బాంబు బ్లాస్ట్ ఘటనలను ఆయన ప్రస్తావించారు. కరోనా సమయంలో అందరి ఆరోగ్య సంరక్షణ కోసం సరైన సమయంలో వ్యాక్సిన్ పంపిణీ చేశారని గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్ని కల హామీలను మరిచారంటూ.. కాలేజీ విద్యార్థినులకు స్కూటీలిస్తామని, రైతులకు రుణమాఫీ అన్నారనీ గుర్తు చేశారు. రైతులకు రూ.34 వేల కోట్ల రుణమాఫీ ఒకేసారి చేస్తే తాను రాజకీయాలు వదులుకుంటానని మాజీ ఆర్థికమంత్రి హరీష్‌రావు వ్యాఖ్యానించడాన్ని ఆయన ప్రస్తావించారు. మే 13న ప్రజలు ఇచ్చే తీర్పు సీఎం రేవంత్‌కు గుణపాఠం అవుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు సామ రంగారెడ్డి, కొత్త పేట కార్పొరేటర్ పవన్ కుమార్, ఎల్బీనగర్ అసెంబ్లీ కన్వీనర్ కొత్త రవీందర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి నీరు కొండ రవి తదితరులు పాల్గొన్నారు.



రోడ్ షోలో మాట్లాడుతున్న ఈటల రాజేందర్

బీజేపీని ఓడించి కాంగ్రెస్‌ను గెలిపిద్దాం

● **సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల మల్లేష్**

కుషాయిగూడ, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): మతోన్మాద బీజేపీని ఓడించి కాంగ్రెస్‌ను గెలిపించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్.బాల మల్లేష్ పేర్కొన్నారు. గురువారం కాప్రా సీపీఐ పార్టీ కార్యాలయం నీలం రాజశేఖర్ రెడ్డి భవన్‌లో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమావేశంలో నాయకులు వి.ఎస్.బోస్, సాయిలుగౌడ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తలసాని శ్రీనివాస్ యాదవ్, వేదికపై పద్మారావు గౌడ్, మహమూద్ అలీ

కాంగ్రెస్ పార్టీవి అచరణ సాధ్యం కాని హామీలు

● **ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్**

రెజిమెంటల్‌బజార్, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గురువారం సికింద్రాబాద్‌లోని ఎస్‌వీఐటీ కాలేజ్ ఆడిటోరియంలో సికింద్రాబాద్ పార్లమెంట్ బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి తీగుళ్ల పద్మారావు గౌడ్‌కు మద్దతుగా సనత్‌నగర్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ సర్వసభ్య సమావేశం తలసాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు కావలిసింది కాంగ్రెస్ పార్టీ డ్రామాలు కాదు అభివృద్ధి అన్నారు. ఈ నెల 27 నుంచి నియోజకవర్గ పరిధిలో పద్మారావుకు మద్దతుగా పాదయాత్రలు నిర్వహించడం జరుగుతుందని తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఎంపీ అభ్యర్థి పద్మారావు గౌడ్ మాట్లాడుతూ గతంలో సికింద్రాబాద్ ఎంపీగా గెలిచిన కిషన్ రెడ్డి కేంద్రం నుంచి మంజూరైన ఎంపీ నిధులు ఖర్చు చేయకపోయారన్నారు. దానం నాగేందర్‌కు పార్టీలు మారడం అలవాటుగా మారిందని అన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి మహమూద్ అలీ, ఎమ్మెల్సీ ఎం.ఎస్.ప్రభాకర్ రావు, సికింద్రాబాద్ అసెంబ్లీ పార్లమెంటరీ ఇన్‌చార్జి రాజీవ్ సాగర్, కార్పొరేటర్‌లు, మాజీ కార్పొరేటర్‌లు, బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



గన్‌బజార్ బస్తీలో ఇంటింటికి తిరిగి ప్రచారం చేస్తున్న నివేదిత

అభివృద్ధి జరగాలంటే బీఆర్‌ఎస్‌ను గెలిపించాలి: నివేదిత

సికింద్రాబాద్, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అభివృద్ధి ఆగిపోయిందని, మళ్లీ అభివృద్ధి జరగాలంటే బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని సికింద్రాబాద్ కంటోన్మెంట్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత అన్నారు. బోయిన్‌పల్లి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ టి.ఎన్.శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం రెండో వార్డులోని గన్‌బజార్‌లో ఇంటింటికి తిరిగి ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సాయన్న కుమార్తెగా తనను ఆశీర్వదించి ఎన్నికల్లో గెలిపించాలని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానని అన్నారు. కంటోన్మెంట్‌లోని ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. దేవులపల్లి శ్రీనివాస్, కుమార్ ముదిరాజ్, వాహబ్, అజ్జు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి

కిషన్‌రెడ్డికి ముదిరాజ్ సంఘం మద్దతు

బౌద్ధనగర్, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న జి.కిషన్‌రెడ్డికి సికింద్రాబాద్ ముదిరాజ్ సంఘం మద్దతు ప్రకటించింది. గురువారం వారాసిగూడ బీజేపీ కార్యాలయంలో ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర ఓబీసీ నాయకులు సదానంద్ ముదిరాజ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బీసీల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు పరుస్తున్నారని, బీసీల అభివృద్ధికి పాటుపడున్నారని, కేంద్రప్రభుత్వంలో 27 మందికి చోటు కల్పించారన్నారు. కావునా ముదిరాజ్ కులస్థులంతా బీజేపీకి మద్దతు ప్రకటించటంతో పాటు సికింద్రాబాద్ నుంచి పోటీ చేస్తున్న కిషన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు.

కార్యక్రమంలో నాయకులు సతీష్‌రాజ్, కనకట్ల హరి, ఆకారం రమేష్, నీలం శ్రీనివాస్, బీజేపీ కన్వీనర్ కందాడి నాగేశ్వరరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవిప్రసాద్ గౌడ్, ఇన్‌చార్జి రవిభూపాల్ గౌడ్, హన్మంత్, సందీప్, మధు పాల్గొన్నారు.

బౌద్ధనగర్‌లో బీజేపీ నాయకుల ప్రచారం

బౌద్ధనగర్, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి జి.కిషన్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ గురువారం బౌద్ధనగర్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో బీజేపీ నాయకులు ప్రచారంను నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ పి.స్వరూపగౌడ్ ఇంటింటికి వెళ్లి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చేసిన అభివృద్ధి పనులను వివరిస్తు కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు అజయ్‌నాయుడు, వేణు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు పిల్లలతో తల్లి అదృశ్యం

బౌద్ధనగర్, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): ఇద్దరు పిల్లలతో తల్లి అదృశ్యమైన సంఘటన వారాసిగూడ పోలీస్‌స్టేషన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. అడ్మిన్ ఎస్సై సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం.. అడిక్‌మెట్ బాలాజీనగర్‌కు చెందిన అడ్వకేట్ కె.నర్సింహ ఎం.రాజ్యలక్ష్మి(32)ని కొన్ని సంవత్సరాల క్రితం ప్రేమవివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు పిల్లలు లక్ష్మీనక్షత్ర(06), సూర్య సిద్ధార్థ్(05) ఈ నెల 13న భార్యాభర్తల మధ్య గొడవ జరిగింది. అదేరోజు భార్య రాజ్యలక్ష్మీ, ఇద్దరు పిల్లలను తీసుకుని ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. మరుసటి రోజు భర్త ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్ వచ్చింది. భార్య, పిల్లలు కోసం పలుచోట్ల గాలించిన వారి ఆచూకీ తెలవలేదు. 16వ తేదీన నర్సింహ తండ్రి అనారోగ్యంతో మృతి చెందడంతో అంత్యక్రియాలు నిమిత్తం నల్గొండకు వెళ్లిపోయాడు. నల్గొండ నుంచి భార్య, పిల్లల కోసం గాలించినా ఫలితం లేకపోవటంతో ఈ నెల 24న రిజిష్టర్ పోస్ట్ ద్వారా వారాసిగూడ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



సికింద్రాబాద్‌కు చెందిన దివ్యాంగుడు మహ్మద్ ఖలీల్ నడువలేని స్థితిలో ఉన్నాడు. గురువారం సెవెన్ రేస్ ఫౌండేసన్ చైర్మన్ డాక్టర్ సారా తన సంస్థ నుంచి కొత్తగా వీల్ చైర్ వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హైదరాబాద్‌లో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి ఆర్థికంగా చితికి పోయిన కుటుంబాలను ఆదుకునేందుకు తమ సంస్థ కృషి చేస్తుందన్నారు.

-అడ్డగుట్ట, ఆంధ్రజ్యోతి

ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలి

జవహర్‌నగర్, ఏప్రిల్, 25 (ఆంధ్రజ్యోతి): జవహర్‌నగర్‌లో ఓటింగ్ శాతం గతంలో కంటే ఎక్కువ నమోదు అయ్యేలా బీఎల్‌వోలు కృషి చేయాలని కీసర ఆర్డీవో వెంకట ఉపేందర్‌రెడ్డి బీఎల్‌వోలకు సూచించారు. జవహర్‌నగర్‌లోని తహశీల్ మీటింగ్ కార్యాలయంలో బీఎల్‌వోలకు ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తాజ్ మోహన్‌రెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ భాస్కర్‌రెడ్డి, ఆర్ఐ శ్రీలక్ష్మీ, బీఎల్‌వోలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రధానకార్యదర్శి అనిల్‌కుమార్

బీజేపీ పాలనకు చరమగీతం పాడాలి

జవహర్‌నగర్, ఏప్రిల్, 25 (ఆంధ్రజ్యోతి): భారత రాజ్యంగాన్ని బీజేపీ ప్రభుత్వం మార్చాలని చూస్తుందనీ, బీజేపీ పాలనకు చరమగీతం పాడాలని దళిత హక్కుల పోరాట సమితి ప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్ అన్నారు. జవహర్‌నగర్‌లోని గిరిప్రసాద్‌నగర్ కాలనీలో దళిత హక్కుల పోరాట సమితి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీజేపీ నిరంకుశ పాలన చేస్తుందని, ఎదురుతిరిగిన వారిపై ఈడీ, సీబీఐ కేసులు పెట్టిస్తు అరాచక పాలన సాగిస్తుందనీ బీజేపీ నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, డీహెచ్‌పీఎస్ సహాయకార్యదర్శి సహదేవ్, నాయకులు మహేశ్‌కుమార్, అశోక్‌కుమార్, నరసింహరావు, కృపాకర్ తదితరులు పాల్గొన్నారు.



బాలుడిని తండ్రికి అప్పగిస్తున్న బేగంపేట్ ఆర్పీఎఫ్ పోలీసులు

పారిపోయిన బాలుడు తండ్రి చెంతకు

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): ఇంటి నుంచి పారిపోయి బేగంపేట్ రైల్వేస్టేషన్‌లో ఒంటరిగా తిరుగుతున్న బాలుడిని ఆర్పీఎఫ్ పోలీసులు తండ్రికి అప్పగించారు. హైదరాబాద్ ఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ కల్పన తెలిపిన వివరాల ప్రకారం జామై ఉస్మానియా సమీపంలో ఉంటున్న ఏడేళ్ల బాలుడు గురువారం తల్లిదండ్రులకు తెలియకుండా బేగంపేట్ రైల్వేస్టేషన్‌కు ఒంటరిగా వచ్చాడు. బేగంపేట్ ఆర్పీఎఫ్ ఔట్‌పోస్టు సబ్ ఇన్‌స్పెక్టర్ నసీమా, మహిళా కానిస్టేబుల్ స్రవంతిలు పెట్రోలింగ్ చేస్తుండగా బాలుడు తారస పడ్డాడు. ఇక్కడే ఏం చేస్తున్నావని ప్రశ్నించగా ఇంటి నుంచి పారిపోయి స్టేషన్‌కు వచ్చానని చెప్పడంతో వెంటనే అతన్ని చేరదీశారు. తండ్రి మహ్మద్ గౌస్‌ను రప్పించి వివరాలు సేకరించి బాలుడిని అప్పగించారు.

ప్రారంభమైన జేవీవీ ఉచిత వేసవి శిక్షణ శిబిరం

కుషాయిగూడ, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): జన విజ్ఞాన వేదిక మల్కాజిగిరి, కీసర మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి సైన్స్ శిక్షణా శిబిరం గురువారం ప్రారంభమైంది. శ్రీ మేధ విద్యా మందిర్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని జేవీవీ రాష్ట్ర నాయకులు ఆనంద్ కుమార్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు టి.శ్రీనివాస్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పిల్లల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీసేలా, తమ చుట్టూ దొరికే వస్తువులతో చిన్న చిన్న ప్రయోగాలు చేస్తూ ఇష్ట పూర్వకంగా విద్యను ఎలా అభ్యసించాలో తెలిపేలా ఈ శిక్షణ కొనసాగుతుందని వివరించారు. మూఢ నమ్మకాలు, బాబాల పేరిట కొందరు వ్యక్తులు చేసే జిమ్మిక్కుల వెనుక దాగివుండే చిట్కాల గురించి వివరిస్తామని, మే 4వ తేదీ వరకు ఈ శిబిరం కొనసాగుతుందని వెల్లడించారు. బట్టీ పద్ధతిన అలవాటైన చదువులకు స్వస్తి పలికేలా సైన్స్, ఫన్ మ్యాథమెటిక్స్, ఆస్ట్రాలజీ, ఒరిగామి, ఆర్ట్ అండ్ డ్రాయింగ్ వంటి అనేక అంశాలలో శిక్షణ ఉంటుందని, పరిసర కాలనీలకు చెందిన పదిహేను యేళ్ల వయసు లోపు ఉన్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. కార్యక్రమంలో జేవీవీ ప్రతినిధులు శివప్రసాద్, కరుణాకర్ రెడ్డి, సోమయ చారి, శివ శంకర్ రెడ్డి, తాహిర్, పాఠశాల ఇంచార్జ్ మాధవి తదితరులు పాల్గొన్నారు.

మే 1 నుంచి సరస్వతీ శిశు మందిర్‌లో..

కుషాయిగూడ, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): ఆరు నుంచి పదిహేను యేళ్ల లోపు వయసు ఉన్న విద్యార్థినీ విద్యార్థులకు మే 1వ తేదీ నుంచి 20వ తేదీ వరకు ఉచిత వేసవి శిక్షణా శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు కుషాయిగూడ హనుమాన్ నగర్‌లోని సరస్వతీ శిశుమందిర్ హైస్కూల్ యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపింది. యోగా, సదాచారం, ఫ్యాబ్రిక్ పెయింటింగ్, ఇండోర్ గేమ్స్, సెల్ఫ్ డిఫెన్స్, కర్ర సాము తదితర అంశాలలో శిక్షణ ఉంటుందని, ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కొనసాగే ఈ శిక్షణా శిబిరంపై ఆసక్తి ఉన్న వారు ఇతర వివరాల కోసం ఫోన్ 6309640051, 7702214453 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.



దోమల నివారణ కరపత్రాలను ఆవిష్కరిస్తున్న జీహెచ్‌ఎంసీ అధికారులు

దోమల నివారణకు ప్రత్యేక చర్యలు

● **సీనియర్ ఇంజనీర్ రాంబాబు**

అడ్డగుట్ట, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): దోమల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించాలని సికింద్రాబాద్ జీహెచ్‌ఎంసీ ఎంటమాలజీ విభాగం సీనియర్ అధికారి రాంబాబు సిబ్బందికి సూచించారు. గురువారం మారేడుపల్లి మల్టీప్లెక్స్ ఫంక్షన్ హాల్‌లో ప్రపంచ దోమల నివారణ దినోత్సవం సందర్భంగా ఎంటమాలజీ విభాగం అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి దోమల నివారణపై కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సిబందిని ఆదేశించారు. సికింద్రాబాద్‌లో అన్ని డివిజన్‌లో దోమల నివారణపై ప్రజల్లో చైతన్యం కల్పించి స్పెషల్ డ్రైవ్ చేపట్టాలన్నారు. జీహెచ్‌ఎంసీ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్, ఆలం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన జై గౌడ్ ఉద్యమం జాతీయ అధ్యక్షుడు డా.వట్టికూటి రామారావు గౌడ్

తార్నాక, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): జై గౌడ్ ఉద్యమం జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వట్టికూటి రామారావు గౌడ్ గురువారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌కు, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్‌కు, టీపీసీసీ కార్యదర్శి మధు, సత్యం గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



రామారావుగౌడ్‌కు కాంగ్రెస్ కండువా కప్పుతున్న సీఎం

వైభవంగా దేవతా మూర్తుల శోభాయాత్ర

మల్కాజిగిరి, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): మల్కాజిగిరి సర్దార్‌పటేల్ నగర్‌లోని కుర్తాళం పీఠ పాలిత షిర్డిసాయిబాబా మందిరంలో నూతనంగా ప్రతిష్ఠ చేయనున్న వారాహీ, ప్రత్యంగిరా, నాగదేవతల మూర్తుల శోభాయాత్ర గురువారం సాయంత్రం అంగరంగవైభవంగా జరిగింది. దేవతా మూర్తులను భక్తుల సందర్శనార్థం పురవీదుల ద్వారా ప్రత్యేక రథంపై ఊరేగించారు. కుర్తాళం పీఠ ధర్మాధికారి వల్లూరి శివకోటేశ్వరరాజు, కార్యదర్శి శ్రీనివాస్, గిరిరామకృష్ణ, లక్ష్మణ్‌రావు, రాములు, శ్రీకాంత్, సురేష్‌కుమార్, వసంత తదితరులు పాల్గొన్నారు.



దేవతా మూర్తుల శోభాయాత్ర

నాటకరంగాన్ని ప్రోత్సహించడం అభినందనీయం

● **ప్రారంభమైన పరుచూరి రఘుబాబు స్మారక నాటక పోటీలు**

రవీంద్రభారతి, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): మూడు దశాబ్దాలుగా నాటక పోటీలు నిర్వహిస్తూ నటీనటులను ప్రోత్సహించడంతోపాటు రంగస్థల వృద్ధికి పరుచూరి బ్రదర్స్ కృషి చేయడం అభినందనీయమని వక్తలు కొనియాడారు. గురువారం రవీంద్ర భారతిలో పరుచూరి రఘుబాబు స్మారక 34వ జాతీయ స్థాయి నాటిక పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. కార్యక్రమానికి అతిథులుగా ఆచార్య డి.ఎస్.ఎన్.మూర్తి, పరుచూరి గోపాలకృష్ణ, పరుచూరి వెంకటేశ్వరరావు, గుమ్మడి గోపాలకృష్ణ, దైవజ్ఞశర్మ, నటి శివపార్వతి తదితరులు హాజరయ్యారు. నాటక పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా డి.ఎస్.ఎన్.మూర్తి మాట్లాడుతూ 34 సంవత్సరాలుగా పరుచూరి రఘుబాబు పరిషత్తులో దాదాపు 600 నాటకాలను ప్రదర్శించారని గుర్తు చేశారు. పరుచూరి రఘుబాబు పేరిట నాటక పోటీలను నిర్వహించి నాటక రంగాన్ని ప్రోత్సహించడం అభినందనీయమని అన్నారు. యువ నటీనటులు, దర్శకులు ఇలాంటి వేదికలను ఒక అవకాశంగా మార్చుకుని ముందుకు సాగాలని సూచించారు. వేలాది మంది నటీనటులకు వేదిక కల్పించిన ఘనత పరుచూరి సోదరులదని అన్నారు. రంగస్థల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. పరుచూరి గోపాలకృష్ణ మాట్లాడుతూ తాను సిటీ కాలేజీలో చదువుతున్నప్పుడు దేశంలోనే పేరొందిన రవీంద్రభారతిలో నటించాలని ఉండేదని గుర్తు చేసుకున్నారు. సభానంతరం మొదటి రోజు నాటకాలను ప్రదర్శించారు.

రాత నాటికను ప్రదర్శించారు. పోలుదాసు శ్రీనివాసరావు రచన దర్శకత్వం వహించారు. దీంతోపాటు జేబు చెప్పిన ఊసులు నాటక, రైతేరాజు, బూడిద నాటకాలను ప్రదర్శించారు. అన్ని నాటకాలు ఒకటితో ఒకటి పోటీ పడుతూ సాగాయి. చక్కటి నటనతో కళాకారులు ఆకట్టుకున్నారు.



నాటక పోటీలను ప్రారంభిస్తున్న అతిథులు